# దాహంతో ప్రాణం ఎండిపోతున్నా అనుమతి లేనిదే ఒక్క నీటిచుక్కయినా తాగలేని ఆ వూరి ప్రజల్లో చైతన్యం ఎలా కలిగింది....?



# భూపాలం

"ఈ మాయదారి, దిక్కుమాలిన, దరిద్రగొట్టెదవ కరువు మనూరికే ఒచ్చిందా? దేశానికంతా ఒచ్చిందా?"

అన్నాడు, మల్లేశు వీపుని రెండు చేతుల్తో బరబర గోక్కుంటూ.

ఆవతల ఎండ మండిపడ్తోంది.

దాని దనరుకి ఆగలేక పోతున్నారు మల్లేశు కుటుంబం. పాకలో, వాడూ, వాడి పెళ్ళాం రాంపి పధ్నాలుగేళ్ళ కొడుకు ఎంకడూ పదేళ్ళ కూతురు గంగి నీడ పట్టున వున్నారేకాని, వారం రోజులయి ఒళ్ళు తడుపుకోక, నాలుగు రోజులయి కడుపునిండా తినక, రెండ్రోజులయి గొంతు నీటితో తడపక, వాళ్ళు దాహంతో, ఆకల్తో ఓరిచిరతో ఆసహనంగా వున్నారు

నేలమీద గొంతుకూర్చుని, గంగి తల్లో పేలేర్తున్న రాంపి, తలెత్తి ఒక్క నిమిషం సేపు మొగుణ్ణి చూసింది.

"ఎటంటావూ?" అంది

"...దేశానికంతా ఒచ్చిందా? అనా? దేశానికంతా కరువొస్తే, మరి మనూర్లో కొచ్చిన పేపరు మాటేటి? పేపరు భోగట్టాలు కల్లీబడ్డీ కోటిగాడు సెప్పలేదా? అల్లాపూర్లో కోట్ల కోట్ల రూపాయలెట్టి ఆట్లాడిస్తున్నారంట గదా? మరెక్కడో వోట్లకి నోట్లు పంచిపెడ్తున్నారేమో? అట్లకి, వోట్లకి రాని కరువూ, కొరతా, మనకే ఎందుకు రావాలా?"

మల్లేశుకి పెళ్ళాం ఆవూరి వకీల్లాగా కన్పించింది సినీమాలో ఇదన్యాయం! అధర్మం! అని గొంతుక చించుకు అరిచే హీరోలా కూడా కన్పించింది.



అంతమంచి మాటలు చెప్పిన దాన్ని మాంతిం చాటుకు లాక్కుపోయీ, ఒళ్ళు ముద్దుల్తో ముంచెయ్యాలనుకున్నాడు కాని...దాని కళ్ళల్లో తడిచూసీ, వాడ మాంతం చెంవట కారిపోయేడు

కళ్ళూ, ఒళ్ళే చెంవర్చాలగాని, తంవకి ఇన్ని నీటి సుక్కలింటికి రావడం మహా కష్టంగా వున్నాది! ప్చ్!

రాంవికి ఒళ్ళు మండుతోంది.

"ఏం? పైవోళ్ళు తల్చుకుంటే ఏం సెయ్యంబేరనీ? ఎన్ని కుళాయిలేనా ఎట్టించ గల్రు! ఎంత లోతు బావులైనా తవ్వించ

గ్గలు! ఒరే, మల్లేశూ! ఇది కలికాలం గాదురా! పోయేకాలం!"

మల్లేశు ఏడవలేక నవ్వేడు.

"ఓ లమ్మా! నోరెండిపోతన్నాదే!" గంగి ఏడ్చింది

"ముండా! నా రగతం తాగే! సంపుకుసి! ఎక్కణ్ణించి దెమ్మంటావే, నీల్లా?" కయ్యిమంది రావి

సిన్నంతా బావులకాడ, పెద్దాపురం బెంతాళ్ళంత క్యూల్లో నిలబడీ నిలబడీ చచ్చేరు తమందరూ!

వూరికంతా రెండే బావులున్నాయి. అవెప్పుడూ చావు బతుకుల్లో వున్న రోగుల్లా. నీటి జీవాన్ని కడబట్టుకుని కనిపిస్తాయి

గంగని ఆ వూరికి తెచ్చే భగీరథుడెవరూ ఇంకా అక్కడ పుట్టలేదు

ఆ రెండు నూతులూ మరీ బీదజనానికి 'ఎండమావులు' కొంచెం గొప్ప మనుషులికి (అంటే మధ్య తరగతికి) కన్యాదాతలు! అంటే కాళ్ళు పడిపోయేట్టు క్యూలో నించుంటే నీరు దానం చేస్తాయి! పైసా లాడే వాళ్ళకవి 'బ్లాకు మార్కెట్లు'!!

'కసింత మంచినీట్లు కట్టినోళ్ళకక్కడ సోటుండ! అల్లకయినా బిందె దొరకడం గగనం అనుకో! బొత్తిగా తనలాంటి దర్రిదపోల్లని లైను సివారకి నెట్టేస్తన్నారు! ...రావి తన్లో అనుకొంటూన్నట్టు అంది బావులకాడ భాగోతం అదీ!

"జరగండి జాగండి! సివరకి! కొసాకి!"

అ"లా మీదపడకే! ఒసే, అలెహూ!"

కొంతమంది సతురుడికేవోళ్ళూ, నోరు వూరుకోని వాళ్ళూ యుద్ధాలాడేస్తున్నా రక్కడ! కేకలూ, బూతులూ, అక్కడన్నా కాస్త గాలీ గోల గోలయి పోయింది! ఎట్లాగూ నీళ్ళు దొరకవని నిలబడిపోయిన వాళ్ళు కొందరీ 'బూతు భాగోతాన్ని' 'ఎప్రెస్ సిన్మా'లా చూస్తున్నారు. కొంత మంది హాస్యాలాడతున్నారు

"ఒరే, సన్నాసీ! మనం ఆస్పత్రిలో సేరిపోదాం! అక్కడ పడుకుంటే ఆల్లే నీళ్ళిస్తారు! ఎవురికోసం ఇస్తారు? అంతకి తప్పా ఇంకో గతిలేదు మనకి .."

"బాగుంది నీ మాట! ఆస్పత్రి నీళ్ల కోసం రోగా తెచ్చుకోమంటావేటి? పడుకుంటే పనులో?"

"ఒరే! అక్కడోటి నీళ్లింకీ సచ్చినా యేటా? ఆస్పత్రిలో నీళ్ళు బందని పేషెంట్లని ఆ పాళంగా తోలేస్తన్నారట! యిన్లేదా?"

"పోనీ, ఒటేలుకి పోంరా!"

"నాయినా నీ ఎకసక్కేలు కోదడం! 'ఆయనేవుంటే నువ్వెందుకు నాకు?' అన్నాడట, ఎకటికి బోడెమ్మ చుంగిల్లో. అలాగ్గా, ఒటేలుకిచ్చే డబ్బులుంటే, ఇక్కడే బ్లాకులో నీళ్ళు కొనుక్కోవా?"

అలా వుందక్కడ నీళ్ళ భాగోతం!

నూతుల్ని ఆబరించుకుని, వాటికి ముసద్దై ఎల్తున్న, ఆ వూరి ప్రెసిడెంటు జకరయ్య, అక్కడందరికీ మనిషిలా కనిపించడం లేదు పురాణాల్లో విన్న రావణాసురుడి లాగో, హిరణ్యకశిపుడిలాగో కనిపిస్తున్నాడు!!

నూతుల్లో నీళ్ళని వాడి బాబుసొమ్ము

లాగా ఆబరించుకున్నాడు డబ్బు చేస్కుంటున్నాడు!

ఈ పాపం ఎప్పుడు బద్దలవుద్ది? ఈ అన్యాయాకంతం ఎప్పుడు?

రాఁవి లేచింది. జుత్తు, బట్టా సవరించుకుంది "పన్లోకెల్తన్నా" అని మొగుడికి చెప్పింది. గబగబా, తను పనిచేసే దురగమ్మ ఇంటికి వెళ్ళింది.

"అంట్లు బడేయండమ్మా, అమ్మా! ఒక తప్పేలాడు నీళ్లిప్పించండమ్మా! ఇంటిందరవూ సుక్క నీళ్లేకా, గొంతులార్చుకుపోయి సచ్చిపోతన్నావు..." అంది యజమానురాలుతో.


అది వేడుకోలు. ప్రార్థన. ప్రాధేయత. ఇంట్లోనూ, ఒంట్లోనూ నీళ్ళులేని రాఁవి కంట్లో ఒక చుక్క నీటిని తెమ్పుకుంది దుఃఖంతో.

దురగమ్మకి పూరి స్థితీ, నీళ్ళకొరతా ఎందుకు తెలియదూ? ఆవిడా, పిల్లలూ నూతుల కుళ్ళల్లో నిన్నా, మొన్నా పడ్డ పాట్లో?... అయితే, ఇప్పుడావిడకి ఇంకో లోటు వచ్చింది!

"ఒసే, రాఁవీ! తప్పేలాడు నీళ్ళివ్వలేనుగానీ, పెద్ద చెంబెడు ఇస్తానుగానీ... నాకొక్క వుపకారం చేసి పెడ్తావూ?" అందావిడ

"సెప్పండమ్మా!"

"మాక్కిర్సనాయిలు అయిపోయిందే! స్టవ్వులో లేదు. వంట ఆగిపోయిందే! పిల్లలు ఆకల్తో గోల పెడుతున్నారే! అయ్యగారు కిర్సనాయిలు డబ్బా పట్టుకుని, కొట్టుకి వెళితే, క్యూ చాలా పెద్దదుందిట! ఈయన దాకా రాకుండానే కొట్టువాడు తలుపులేసేసి, కిర్సనాయిలు అయిపోయిం



దన్నాట్టి! మళ్ళా, అదెప్పుడొస్తుందో, ఏమిటో?"

రావి దురగమ్మ మొహంలో బాధా, ప్రాధేయతా చూసి నిట్టూర్చింది.

"నన్నేం సెయ్యమంటావమ్మా?"

"ఈ చుట్టుపక్కల నేనెవర్ని అడిగినా వాళ్ళకీ కిర్సనాలయిపోయింయంటున్నారే! అమ్మమ్మా! నీకు పుణ్యం వుంటుంది! తల్లీ! నీకెక్కడేనా తెల్సినవాళ్ళ ఇంటినించీ కిర్సనాయిలు-ఇదిగో! ఈ సీసాడు చాలు! ప్రస్తుతానికి! ఈ పూట పిల్లల కడుపులు కొట్టలేను! ఇంద! ఈసీసా తీసికెళ్ళి, ఎవర్నైనా అడిగి తెచ్చిపెట్టు తల్లీ! నీకు..."

"ఎటోనమ్మా! కిర్సనాయిలుకూడా కరువొచ్చినాదా? ఏం రోజులో?"

"మరడక్కు! నీళ్ళకొరత! కిర్సనాయిలు కొరత! ప్రతీ అవసరానికీ కొరతే!"

"కిర్సనాయిలు నాకెవరిస్తారమ్మా?" అని రావి తెల్లమొహం వేసింది. ఏదో ఆశతో—"పోనీ సీసా కాయిటివ్వండి!" అంటూ అదీ, ఆవిడిచ్చిన పెద్ద చెంబెడు నీళ్ళూ జాగ్రత్తగా పట్టుకొని—

చుక్క కిందపడితే—రక్తం పడ్డంత ఆపేక్షతో, ఆత్రంతో, జారతో, చెంబుపట్టుకుని నడిచింది.

తనకి నీళ్ళవసరం!

దురగమ్మకి కిర్సనాయిలవసరం!

తన అవసరాన్ని కొంతదాకా దురగమ్మ తీర్చింది తనే ఆవిడ అవసరాన్ని ఇంకా తీర్చలేదు

తీర్చగలదా?

రావి, తను పాచిపనిచేసే, మరికొంత మంది ఇళ్ళల్లో, కిరసనాయిలు బదులడిగింది ఇద్దరు ఆయిపోయిందంటే ఒకావిడ 'ఇవ్వలేనని' చెప్పేసింది. మరో అమ్మమాత్రం జాలిపడి చిన్న సీసాడు మాత్రం ఇచ్చింది. రావి సంబరపడిపోయింది, దురగమ్మ ఋణం తీర్చుకోగలిగేననుకుని.

ఆ సీసా! చెంబెడు నీళ్ళూ పట్టుకుని ఇంటికి వెళ్ళింది రావి, కూతురు నీళ్ళు చూస్తూనే ఆత్రంగా, ఆవు తల్లి పొదుగుని చూసిన పెయ్యలా వేగంగా వచ్చి. ఆ వేగంలో కంగారులో, నీళ్ళ తప్పేలాని లాగి. పడేసుకుంది, నీళ్ళన్నీ ఒలికిపోయేయి. రావి ప్రాణం వుసూరుమంది. గంగీ, ఎంకడూ నేలని తడిపిన నీటిని, ఇంకుతోన్న నీటిని ఆబగా నోటితో, పీల్చుతున్నారు. ఒక్క వాళ్ళ గొంతులే ఎండేయా? తనమాత్రం ఎండిపోలేదూ?' అని ఆ ఎండిన మట్టినేల వాళ్ళకి మించిన ఆబతో నీటిని మింగేసింది.

రావి ఇంతసేపూ పడ్డ నీళ్ళ కష్టం నేలపాలయింది!

వాళ్ళు నలుగురూ వాళ్ళ ప్రాణాల్లాక్కున్నంత ఇడిగా విలవిల్లాడిపోయేరు ఏడ్చేరు.

మల్లేశు హఠాత్తుగా లేచేడు. మూలనున్న గునపం పట్టుకుని, ఇంటి వెనకవైపు జాగాలోకి వెళ్ళేడు.

వాడివెనుకే తక్కిన ముగ్గురూ వెళ్ళేరు.

"నువ్వాకిరోసిను మీ యమ్మగోరికిచ్చేసి రాయే!" అన్నాడు మల్లేశు

"ఎల్లాగానీ... నీ పనేటి?" అడిగింది రావి

"గంగమ్మ తల్లిని భూవిలోంచీ తీసుకొస్తానే!"

రావి ఇంతకో కన్నా. అంత కో

గుడ్లూ చేసిచూసింది వాడిని.

ఏటీ? నువ్వు గంగమ్మతల్లిని దేస్తావా? బాగుంది! నువ్వేం విశ్వేశ్వరుడివేంటి! ఆయమ్మ నీ భార్యా? రమ్మంటే ఒచ్చేడానికి?"

"ఒల్లకోయే! గుళ్లో అరికత చెప్ప లేవా? భగీరదుడంట! ఆయన గంగమ్మని తేలేదా?"

"ఒసోసీ! నివ్వాయనంత గొప్పోడివా?

"నోర్ముయ్యే! ఎనకమాటలాడకు! నీలాంటోళ్లే ఎనకటికి భారతంలో కర్ణుణ్ణి శల్యుడిలాగా ఎనక్కి లాగీ లాగీ చంపేస్తా రాఖరికి! నువ్వు కిరోసినట్టుకుపో! ఒసే ఇప్పుడు మనందరం నీళ్లకోసం మట్టి కరిసిన కష్టం నా గుండెను పురెక్కించిందే! ఎవరాగమన్నా నానాగను! జై గంగమ్మతల్లీ! అంటూ మల్లేశు గునపం ఎత్తేడు.

రావి కిరసనాయిలు దురగమ్మకిచ్చేసి, ఒచ్చేసరికి రెండు గునపాల్తో తండ్రీ కొడుకూ నేలని తవ్వేస్తున్నారు. కూతురు మట్టిని తీస్తోంది.

ఆ దృశ్యం రావికి అద్భుతంగా కనిపించింది, ఏదో ఒక మహోన్నతమైన పనిని తన కుటుంబము చేస్తున్నారనే భావన కలిగి అతలంపు ఒక కొత్త పులకరింతని ఇచ్చింది రావికి.

మల్లేశుకి తను చేస్తున్న పని ఏమీ గొప్పగా అనిపించడంలేదు. ఎవరిమెప్పునీ పొగడ్తనీ ఆశించడం లేదతను. అతడి కష్టంలో ఆ పట్టుదలలో, తన కుటుంబాని కింత నీరు కావాలన్న తపనే ఎక్కువగా... చాలా ఎక్కువగా వుంది, తమకి నీళ్ళు పుట్టడంలేదు, బతిమాలి తెచ్చుకున్న ఏ నేల పొలయినాయి, మరింక ఆ నేలనే ఆశ్రయించడం తప్పా, ఇంకో గత్యంతరం లేదు.

ఎందుకురాదూ గంగ?

లోతుకి తవ్వితే అదే వస్తుంది!

అదే మల్లేశు పట్టుదల.

తవ్వీ తవ్వీ అలసిపోతున్నారు తండ్రీ, కొడుకూ. ఒళ్లు మట్టే అయింది, చెమట కార్తోంది.

ఎంకడు బాగా అలసిపోయి, చటుక్కిల

## అనుమతి




టి వి లో జాబులు-జవాబులు కార్యక్రమం వస్తోంది.

"వరంగల్‌నుండి భీమారావుగారు కార్యక్రమాలు చెత్తగా వుంటున్నాయని మిత్రబృందంతోసహా మన కేంద్రంపై దండెత్తడానికి వస్తామంటున్నారు" అంటూ ఉత్తరం చదివింది ఎనౌన్సర్.

"దేనికయినా ముందు స్టేషన్ డైరక్టర్ అనుమతి తీసుకోవాలండీ" అలవాటుగా చెప్పాడు మరో ఎనౌన్సర్.

—జి యస్ శర్మ (అమలాపురం)

బడిపోయేడు, రాణి వాడి గునపాన్నితను తీసుకుంది.

పట్టుదల పది అడుగుల లోతుకి [illegible]

ఎలా చూసేరో? ఎలా తెల్సిందో?

బయటినుంచీ ఒకరూ, ఒకరూ మనుషులు వచ్చి విస్తుపోయి చూస్తున్నారు అలా వాళ్ళ సంఖ్య ఎక్కువైపోయింది కొంతమంది చూస్తూ వూరుకోలేని వాళ్ళు ముందుకివచ్చేరు. రాణి దగ్గర్నించీ ఒకడు గునపం తీసుక్కున్నాడు మరి నాలుగు గునపాలూ, పారలూ వచ్చేయి

నీళ్ళ అవసరం వాళ్ళని ఒక్క కట్టు మీద నడిపించింది

మల్లేశు కాసేపు అలా చతికిలబడి సేద తీర్చుకున్నాడు తర్వాత మళ్ళా గునపం అందుకున్నాడు.

అవసరం, ఐకమత్యం ఆరు గజాల దాకా భూమిని లోతు చూసింది.

ఖంగుమన్నాయి గునపాలు

అవురుమన్నాది రాణి కూతురు

ఇంతసేపూ మట్టిలో మట్టి ఆయి!

గొంతెండుకుపోయి, ఒళ్ళు పూరాగా వులిసిపోయిన ఆ పిల్ల "దాహం" అంటూ కేకేసి అమాంతం విర్చుకుపడిపోయింది.

అదేవయిపోయిందోనని రాణి గొల్లుమంది. కూతుర్ని కనిపెట్టుక్కూచుంది. ఎవరో ఇన్ని నీళ్ల చుక్కలు తెచ్చి ఆ పిల్ల నోట్లో పోసేరు.

అంతా గోల గోలగా, గందరగోళంగా వుంది

గునపాలికి అడ్డం పడిందో రాయి!

పెద్దరాయి అది! ఎలా తవ్వడం? ఏం చెయ్యడం?

దిక్కుతోచక దిక్కుమొహాల్తో ఒకళ్ళనొకళ్లు చూసుకున్నారందరూ.

మళ్ళా పంతంతో గునపాలెత్తేరు!

ఆ రాతిని నాలుగు పక్కల్నించీ పెకలించే ప్రయత్నం వాళ్ళది. కష్టం కడివెడు చెమటని కార్చిందిగాని రాయి కదలనంటోంది, మొరాయిస్తోంది

వాళ్ళంతా రాయిని గునపాల్తో పెళ్ళగిస్తోనే వున్నారు. అందర్లో ఒక పంతం, ఒక అభిలాష, భవిష్యత్తుమీద ఆశ వ్యక్తమవుతున్నాయి

మరోపక్కన మల్లేశు కూతురి పరిస్థితి చాలా దయనీయంగా వుంది

ఆ పిల్ల కళ్లు తేలవేసేస్తోంది. నోరు తెరిచి, నాలుక చాపుతూంది. మాట రావడం లేదు, కాని ఆ చర్యకి అర్థం తెలుస్తూంది. ఇంకా నీరు కావాలి! దాహంతో పరితపిస్తోందా పిల్ల!

"అమ్మలారా! అయ్యలారా! దయచేసి ఎవరేనా కసింత నీరు తెచ్చి పొయ్యండమ్మా! నా పిల్లని బతికించండి తల్లీ! మీ కాల్లట్టుకుంటాను. మీ కేతు జన్మందాకా నా ఋణపడీ వుంటానమ్మా! కసింత నీరు పొయ్యండమ్మా!" ఆ రాణి అందర్నీ దేవిరిస్తోంది, దండాలు పెడ్తోంది.

అక్కడున్న అమ్మల్లో అయ్యల్లో చలనం కొంతవరకే కలిపించింది మనిషయినా కోరితే వాళ్లు పరిగెత్తికెళ్ళి తెద్దురేమో? గాని... నీళ్ళు అనేసరికి వాళ్ళు నిలబడిపోతున్నారు!! అదిప్పుడు తమ ప్రాణంవే! దాన్నెలా ఇచ్చేడం! ఛస్తారే! అసలే ఎంతో కష్టం పడీపడీ, చుక్కా చుక్కా

నింపుకుని, ఇంట్లో పరమకక్కుర్తిగా దాన్ని వాడుకుంటున్నారే !! అదెలా ఇవ్వడ ?? ఇది చంపేసిందే తవం ?

"అమ్మలారా !..."

నిలబడ్డవాళ్ళకి నిగ్రహంపోయింది.

కొందరు ఏదోపని వున్నట్టే గబగబా, తొందరతొందరగా, హడావుడిగా వెళ్ళిపోతూంటే—

కొంతమంది వెళ్ళలేకా, మానలేకా వుండి, విసుక్కుంటూ, సణుక్కుంటున్నారు

"ఇయ్యి సేతులుంటావు తల్లీ! కసింత నీల్లు..."

"ఏవిటే నీ గొడవా? ఇందాకా నీళ్ళు తెచ్చి ఇచ్చేరుగాదూ? మళ్ళీ ఏవిటీ? నీళ్ళ కరువు నీకు తెలీదా, రావీ?"

"బాబ్బాబూ! పిల్లసచ్చిపోతాదయ్యా!"


"ఒరే! రెండు గుక్కలు తెచ్చి పొయ్యండి! మన్నిచంపేసోంది! పిల్లదాని చావుకాదు మనని చంపుతోంది" అన్నాయన. అన్న వెంటనే ఆఘమేఘాలమీదళ్ళి పోయాడక్కడ నించి.

ఎవరో ఒక ధర్మాత్మురాలు చిన్న గ్లాసుతో యిన్ని నీళ్ళు తీసుకువచ్చింది. పిల్లదాని నోట్లో నీళ్ళు పోసేరు పసికూన పొలాగినంత ఆబగా గుటుకూ గుటుకూ ఆ నీళ్ళు మింగేసి దా పిల్ల. ఇంకా నాలిక చాపసాగింది!

"తల్లీ నీకో దండం! నీ దాహానికో దండం!" అన్నాడి నీళ్ళు తెచ్చినావిడ విసుగుతో.

"అదిగో! మీ నాయిన ముయ్యి తివ్వ

## కెఫేన్ పత్తా!



రోజుకు కనీసం రెండున్నర కప్పుల కాఫీ వారిలో పది శాతానికిపైగా...శ్వాసప్రక్రియ నెమ్మదిగా జరగడం, నరాల బలహీనత, ప్రతి విషయానికి వ్యాకులం చెందడంవంటి వ్యాధులతో బాధపడ్తున్నారు. అయితే రోజుకు పదికప్పుల కాఫీగానీ టీగానీ తాగేవారు చెవులలో హోరు, ప్రతివిషయానికీ తబ్బిబ్బవడం, కళ్ళు బైర్లుకమ్మడం, వేగంగా శ్వాసక్రియ జరగడం, కండరాల బలహీనతవంటి వ్యాధులతో బాధపడటప్పు! ఇంకో విషయం! ఒకటిరెండు గంటల సమయంలో వందకప్పుల కాఫీగానీ టీగానీ తాగితే...అది ఖచ్చితంగా విషపదార్థం తిసికొన్న పరిస్థితుల్ని సృష్టిస్తుంది. వందకప్పుల కాఫీలో దాదాపు పది గ్రాముల కెఫేన్ ఉండటమే దీనికి కారణం!

—జూపిటర్

తున్నాడే! ఇంకేవుంది? కావల్సినన్ని నీళ్ళు! ఎన్ని తాగుతావో? నీ ఓపికే!" అన్నాది మరో ఆవిడ

అంత పెద్ద రాయీ, వాళ్ళ సంఘీ భావానికో, కొండంత కోరికకో, కార్యదీక్షకో గాని కదల సాగింది. తవ్వుతున్న వాళ్ళు తాగినంత సంబరపడ్డారు

రావి కూతురు వున్నట్టుండి భోళ్ళుమని వాంతి చేసుకుంది నీళ్ళన్ని! గప్పున కళ్ళు తేలవేసేసింది! "జోలమ్మో!" గొల్లుమన్నాది రావి వాళ్ళయ్యని కేకేసింది!

మల్లేశు పలికే పరిస్థితిలో లేడు వాడి సర్వేంద్రియాలూ అడ్డంపడ్డ రాయి మీదే వున్నాయి. అది కదిలితే, దానికింద ఏదేనా జల కదుల్తుందని వాడి ఆశ.

"ఎత్తండ్రా! ఎత్తండ్రా!"

కోరస్‌గా అంటూ వాళ్ళంతా గుంపాల్తో [illegible]ంతో, వుత్సాహంతో, మహోద్వేగంతో రాయిని పెళ్ళగిస్తున్నారు. రాయి కదిలింది! లేవసాగింది! నెట్టేరు ఇంకా నెట్టేరు మరింత...

"జోలమ్మో!..." రావి కేక!

రాయి లేచింది పైకి.

ఎత్తి పడేసేరు ఓ పక్కకి దాన్ని.

చివ్వుమంటూ, సన్నటి జలధార, రాయి అడుగున, భూమిలోంచి పైకి చిమ్మింది!!

"జోలమ్మో! నా పిల్లదేవుడో!"

ఆ కేక వినడ్డం లేదెవరికీ. ఆ జలధారలో వాళ్ళంతా తడుస్తున్నారు పరమ సంతోషంతో. గెంతుతున్నారు. వెర్రి ఆనందంతో కేకలేస్తున్నారు. వాళ్ళ కష్టం ఫలించింది!! చేతులు పట్టి తాగుతూ, ఒళ్ళు తడుపుకొంటూ... అరుస్తూ... నాట్యం చేస్తూ...

ఎప్పటికో మల్లేశు తేరుకుని, ఫులిక్కిపడి, చుట్టూ చూసి, గబగబా పెళ్ళాం దగ్గిరికి వెళ్ళేడు. గొల్లుమన్నాడు వెర్రెత్తినట్టూ కూతుర్ని రెండు చేతుల్లో ఎత్తుకుని, నీళ్ళధార దగ్గిరికి తెచ్చి, తడిపేడు. "తాగే! కుత్తిరా తాగే! తాగవాడే! స్సి! బతికినన్నాళ్ళు ఈ నీటికోసం వాచిపోయేవే, ఎర్రిముండా! ఎంత పని జేసేవే! ఒక్క నిముషం ఆగివుంటే, నిజంగా, కరువు దీరా, కావల్సినంత నీళ్ళు తాగి వుండేవే ఇడ్డిముండా! అయ్యో!"

ఇప్పుడెంతేడిస్తే, ఏం లాభం?

అక్కడ మనుషుల్లో సంచలనం పెరిగిపోయింది బాధపడ్డవాళ్ళు బాధ పడ్తోంటే.. "ప్రెసిడెంటుగారు ప్రెసిడెంటుగారు!" అన్నారు కొందరు

"ఎవ్వర్రా, బావి తవ్వేరంటా? ఎవ్వడిచ్చేడ మీ కధికారం?" వురుముతున్నాడు ప్రెసిడెంటు జకరయ్య.

"ఒరే! ధంపేస్తాన్నా కొడుకులార! ఎవ్వడ్ని అడిగి బావి తవ్వేర్రా?"

తెయ్యిమంటూ గెంతుతున్నాడతగాడు.

"ఏం? ఎందుకు బావి తవ్వకో కూడదమా? యిది నా భూమి! నా భూమిలో నేను తవ్వుకున్నాను. నా యిష్టం!" అన్నాడు మల్లేశు కోపంతో.

వాడి ధైర్యం అక్కడ చాలా మందికి ధైర్యాన్నిచ్చింది. వాళ్ళు వాడిని యిష్టంగా, వుత్సాహంగా చూస్తున్నారు జకరయ్య మల్లేశు మీదకి చెయ్యి ఎత్తేడు మల్లేశు ఆ చెయ్యి పట్టుకుని ఒక్క వూపున విదిలించేడు కూతురి చావు వాడి ఒంటిని నిలువెల్లా ఆవేశింప జేస్తోంది

దాని మరణం వల్ల కలిగిన విషాదం, కోపం మల్లేశుని గ్రామదేవతలా ఆవేశించింది వాడికళ్ళు చింత నిప్పులే అయినాయి. వాడు ప్రళయ రుద్రుడే అయ్యేడు.

ప్రెసిడెంటు మండిపడితే—

మల్లేశు ఎగిరి పడ్తున్నాడు.

"ఏం? మాకు చుక్క నీల్లులేక నానా కష్టాలూపడ్తుంటే, నివ్వు మాకు నీళ్ళిచ్చేవా? డబ్బులకి కూడు బావున్ని అమ్ముకున్నావు గానీ, వుత్తినే నీల్లిచ్చేవా? ఏం? ఈ నీళ్ళు కూడా నీ వశం చేసేస్కుందారనా? ఈ నీల్లమీదా డబ్బులు సంపాదద్దారనా? అది నీ వల్ల గాదు! ఎళ్ళెళ్ళు!"

ఆ వెంటనే, ఇందాకా తప్పిన వాళ్ళంతా మల్లేశు దగ్గిరికి వచ్చేసేరు. వాళ్ళ కళ్ళు శివుడి మూడోకన్నే అయినాయి వాళ్ళలో అసలయిన వివేకం మేలుకొంది.

జకరయ్య మల్లేశుమీదికి వచ్చేడు తన్నడానికి.

వెంటనే కొన్ని చేతులు గాల్లోకి లేచేయి, గునపాల్తో లేచేయి. జకరయ్య మరి నిలబడలేదక్కడ!

ఎక్కడో, ఏదో హోటల్లో రేడియో లోంచీ కాబోలు, భూపాలరాగం విన వస్తోంది. ❋

